e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 29-8-2025 సంపుటి : 1 సంచిక :77 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-



# కోస్తాంధ్రకు ఆరెంజ్ అలర్ట్



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- రాయలసీమకు ఎల్లో అలెర్ట్
- ఉధృతంగా శబరి నది.. హైవేపైకి వరద నీరు
- ఆంధ్రా, ఒడిశా మధ్య రాకపోకలు నిలిపివేత

వాయవ్య బంగాళాఖాతం-ఒడిశా మధ్య అల్పపీడనం కొనసాగుతోంది. ఇప్పటికే ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిశాయి. నదులు ఉప్పొంగుతున్నాయి. ఇక ఉపరితల ఆవర్తనం ప్రభావంతో కోస్తాంధ్రకు ఆరెంజ్ అలర్ట్, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదిలి బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఉత్తర కోస్తాకు భారీ వర్షసూచన ఉన్నట్లు వెల్లడించారు. దక్షిణ కోస్తాలో ఒకట్రెండు చోట్ల భారీ వర్ష సూచన ఉంది. తీరం వెంట 35-45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఇక అల్లూరి జిల్లా చింతూరు ఏజెన్సీలో శబరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు దగ్గర శబరి నది 38 అడుగులకు చేరింది. దీంతో ఆంధ్ర-ఒడిశా జాతీయ రహదారి 326పైకి వరద చేరింది. ఆంధ్ర-ఒడిశా రహదారిలో రాకపోకలు నిలిచి పోయాయి. చింతూరు ఏజెన్సీలో వాగులు పొంగడంతో ప్రధాన రోడ్లు నీట మునిగాయి. చింతూరు, వీఆర్ పురం మండలాలకు రాకపోకలు బందయ్యాయి. బొడ్డంక దగ్గర పెళ్లిరేవు వాగు ఉధృతితో 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరికి వరద ఉద్ధృతి పెరుగుతోంది. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో అన్ని పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కుక్కునూరు-దాచారం మధ్య గుండెటి వాగు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

### బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

అల్పపీడనం ప్రభావంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేకుండా వానలు పడుతున్నాయి. విజయవాడ నగరంలో రోడ్లు కాలువలను తలపిస్తున్నాయి. కట్టిలేరు వంతెనపై వస్తున్న వరదనీటిని అధికారులు మళ్లిస్తున్నారు. నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరు, మైలవరం, గన్నవరం, పామర్రు, పెనమలూరు, మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ప్రవాహం పెరిగింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజ్ లోకి ప్రస్తుతం 3.5 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. బ్యారేజ్ 69 గేట్లు ఎత్తి దిగువకు 3.49 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

### హోం మంత్రి అనిత సమీక్ష

బంగాళాఖాతంలో అల్పపీడనంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. వివిధ జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారుల క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిద్ధంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలను కూడా హోం మంత్రి అప్రమత్తం చేశారు.



# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

అమరావతి: ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై ఏపీ సీఎం చంద్రబాబు గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఆధార్ తరహాలో 'ఫ్యామిలీ కార్డు' ఇవ్వాలని సమీక్షలో నిర్ణయించారు. ఈ కార్డులో ప్రభుత్వ పథకాలు సహా అన్ని వివరాలు పొందుపర్చాలని, ఎప్పటికప్పుడు వివరాలను అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. "కుటుంబ అవసరాలపై క్షేత్రస్థాయి సమాచారం తీసుకోవాలి. ప్రభుత్వ సంక్షేమం అవసరమైతే వెంటనే అందేలా వ్యవస్థను సిద్ధం చేయాలి. ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి రాకూడదు. అందరికీ లబ్ధి కలిగేలా పథకాల రీడిజైన్ అంశం పరిశీలిద్దాం. త్వరలోనే పాపులేషన్ పాలసీ తీసుకురావాలి"అని సీఎం చంద్రబాబు అన్నారు.

# డీఎస్సీ సెలెక్షన్ లిస్టు విడుదల చేయాలి

## పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి



డీఎస్సీ 2025 సెలెక్షన్ కు సంబంధించి అర్హత పొందిన సెలెక్షన్ లిస్టును విడుదల చేయాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇవాళ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హత పొందిన అభ్యర్థులకు ఆన్లైన్ లో కాల్ లెటర్లు పంపారన్నారు. దీంతో కొంత మందికి అర్హత సాధించినా కాల్ లీటర్లు రాలేదనే అపోహలు ఉన్నాయని చెప్పారు. ఓపెన్ లో సెలెక్టయినా వారిని కూడా కొందరికి రిజర్వుడ్ కేట గిరీలో చూపించారని ఆరోపించారు. అందుకే సెలెక్షన్ లిస్టు, కేటగిరీ వారిగా కటాఫ్ మార్కులను విడుదల చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు డీఎస్సీ కన్వీనర్, పాఠశాల విద్యా కమిషనర్, పాఠశాల ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖామంత్రి లోకేశ్లను విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా దూరవిద్య వారికి డీఎస్సీరాయటానికి అనుమతి ఇచ్చారని చెప్పారు. సెలెక్ట్ అయిన తర్వాత అర్హత లేదని చెప్పడం సరికాదని సూచించారు.




# సేనతో సేనానికి మహనీయుల పేర్లు

## సభా ప్రాంగణం, ద్వారాలకు పేర్లు ఖరారు

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం

జనసేన అధినేత, డిప్యూటీ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మూడు సీఎం పవన్ కల్యాణ్ రోజుల సమావేశాలతో కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖలో నిర్వహించే 'సేనతో సేనాని' సభ ప్రాం గణానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టారు. సభా స్థలి వద్ద ఏర్పాటు చేసిన ఐదు ప్రధాన ద్వారాలకు ఉత్త రాంధ్ర మహనీయుల పేర్ల ను ఫైనల్ చేశారు.

# జమ్మూ కశ్మీర్ ఎన్ కౌంటర్



## ఇద్దరు ఉగ్రవాదులు హతం
## చొరబాటుకు యత్నం.. కాల్పులు జరిపిన సైనికులు


జమ్మూ కశ్మీర్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతం అయ్యారు. ఈ తెల్లవారుజామున గురేజ్ సెక్టార్ నుండి దేశంలోకి చొరబడేందుకు ఉగ్రవాదులు యత్నించారు. దీంతో వెంటనే అప్రమత్తమై న భద్రతా దళాలు వారిపై కాల్పులు జరి పాయి. ఈ ఎన్ కౌంటర్లో ఇద్దరు ఉగ్రవా దులు ప్రాణాలు కోల్పోయారు. ఆపరేషన్ నౌషేరా నార్ ఫోర్ పేరుతో ఇండియన్ ఆర్మీ, జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్తం గా ఈ ఆపరేషన్ చేసినట్టు తెలుస్తోంది. చొరబాటు ప్రయత్నం గురించి సమాచారం అందిన వెంటనే గురేజ్ సెక్టార్లో పోలీసు లు, సైనికులు మోహరించగా ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరడంతో పోలీసులు, సైనికులు సమర్థవంతంగా ఎదుర్కొని ఇద్దరిని మట్టుపెట్టారు.




- కోర్టుకెక్కిన ఏ-23 కంపెనీ
- కర్ణాటక హైకోర్టులో పిటిషన్
- అత్యవసరంగా విచారించాలని రిక్వెస్ట్

# ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్‌పై లీగల్ ఫైట్

నగదుతో ముడిపడిన అన్ని రకాల ఆన్‌లైన్ గేమింగ్‌లను నిషేధిస్తూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 'ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు, 2025'ను తీసుకువచ్చింది. పార్లమెంట్ ఆమోదం, రాష్ట్రపతి అంగీకారంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ యాక్ట్‌తో రూ.32 కోట్లు టర్నోవర్ ఉన్న ఆన్ లైన్ గేమింగ్ ఇండస్ట్రీ మటాష్ అయింది. అయితే కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ ప్రముఖ గేమింగ్ కంపెనీ ఏ-23 కర్ణాటక హైకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని సీనియర్ న్యాయవాదులు సి.ఆర్యమ సుందరం, ధాన్య చిన్నప్ప కోర్టును కోరారు. అయితే న్యాయస్థానం ఈ నెల 30న విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.



# సంపాదకీయం



## నేరచరితుల ఆటకట్టు సాధ్యమేనా

నీకెంత సేన ఉన్నా వ్యూహం లేకపోతే నీవు జనరల్ కాలేవు.. అన్న ఒక సైనిక నిపుణుడి ఉవాచ రాజకీయాలకు కూడా వర్తిస్తుంది. రాజకీయాల్లో వ్యూహరచన చేసే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంత సిద్ధహస్తుడు మరొకరు లేరు. 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఆయన ....నీకెంత సేన ఉన్నా వ్యూహం లేకపోతే నీవు జనరల్ కాలేవు..' అన్న ఒక సైనిక నిపుణుడి ఉవాచ రాజకీయాలకు కూడా వర్తిస్తుంది. రాజకీయాల్లో వ్యూహరచన చేసే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంత సిద్ధహస్తుడు మరొకరు లేరు. 2029లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఆయన ఇప్పటి నుంచే సిద్ధపడుతున్నారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొద్ది రోజుల క్రితమే వెల్లడించారు. దీన్నిబట్టి చూస్తే వచ్చే సెప్టెంబర్ నెలాఖరులో షెడ్యూలు ప్రకటించబోతున్న బిహార్ ఎన్నికలకు ఆయన ఎంత ముందుగా సన్నాహాలు చేసి ఉంటారో వేరే చెప్పనక్కర్లేదు. సాధారణంగా ఏవైనా ఎన్నికలకు ముందు పార్లమెంట్ సమావేశాలు పెద్దగా జరిగే అవకాశాలు లేవు. పార్లమెంట్‌లో లేవనెత్తే అంశాలే తర్వాత జరగబోయే ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలవుతాయని అటు అధికార పక్షానికీ, ఇటు ప్రతిపక్షాలకూ తెలుసు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చను తమకు అనుకూలంగా తిప్పుకోవాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తే బిహార్‌లో ఓటర్ల జాబితా విస్తృత సవరణ, గత మేలో పాకిస్థాన్‌పై ప్రారంభించిన యుద్ధాన్ని ఆకస్మికంగా విరమించడం లాంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి. ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసేందుకు కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. దీనితో మోదీ ప్రభుత్వం తన వ్యూహరచనపై పునరాలోచనలో పడ్డది. నిజానికి ఆగస్టు 12నే ఉభయ సభలను వాయిదా వేయాలని తొలుత నిర్ణయం తీసుకుని ఆ విషయం ఫ్లోర్ నేతల సమావేశంలో తెలియజేశారు. కాని మోదీ, షా ఏమి ఆలోచించారో కానీ ఆమోదించాల్సిన బిల్లులేవీ లేకున్నా యథా ప్రకారం ఆగస్టు 21 వరకు పార్లమెంట్‌ను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆగస్టు 19 రాత్రి పొద్దుపోయిన తర్వాత ఉన్నట్లుండి 130వ రాజ్యాంగ సవరణ బిల్లు, అందుకు సంబంధించిన ఇతర బిల్లులను మరునాడు ప్రవేశపెట్టనున్నట్లు బులెటిన్ విడుదల చేశారు. పార్లమెంట్ సభ్యులు అందరికీ బిల్లుల ప్రతిని పంపారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు అయిదేళ్లపాటు శిక్షపడదగిన నేరానికి అరెస్టయి నెలరోజులపాటు జైలులో ఉంటే రాజీనామా చేయాలని, లేకపోతే వారు ఆ పదవులను కోల్పోయినట్లేనని ఈ బిల్లు సారాంశం. ఇప్పటి వరకూ మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రిని పోస్టుల నుంచి తొలగించేందుకు చట్టపరమైన నిబంధనలేవీ లేవు. లిల్లీ థామస్ కేసులో ఎమ్మెల్యే, ఎంపీలకు రెండేళ్లు, అంతకు మించి శిక్ష పడితే వారు సభ్యులుగా కొనసాగకూడదని 2013లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ కేసు ఆధారంగానే గుజరాత్‌లో సూరత్ కోర్టు ఒక పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల శిక్ష విధించడంతో ఆయన సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వచ్చింది.అసలీ బిల్లును ఇంత ఆగమేఘాలపై ఎందుకు ప్రవేశపెట్టాల్సి వచ్చింది? జమిలి ఎన్నికల వంటి ముఖ్యమైన అంశంపై అఖిలపక్ష సమావేశాల్లో చర్చించిన ప్రభుత్వం ప్రధాన పదవుల్లో ఉన్నవారి నేర చరిత్ర గురించి రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టే ముందు ఎవరితోనూ చర్చించనవసరం లేదా? అందుకోసం కనీసం కేబినెట్ సమావేశంలోనైనా చర్చ జరిగిందా? అన్న ప్రశ్నలకు జవాబులు లేవు. అసలీ దేశంలో ప్రధానమంత్రులను కేంద్ర సంస్థలు ఎప్పుడైనా అరెస్టు చేసే అవకాశాలున్నాయా? అన్నది ఆసక్తికరమైన ప్రశ్న. విచిత్రమేమంటే కస్టడీ నుంచి విడుదలైన తర్వాత మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి, మళ్లీ పదవులు స్వీకరించేందుకు ఎలాంటి అడ్డంకులూ లేవని కూడా ఈ బిల్లు పేర్కొంటోంది. అటువంటప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టడం వల్ల ప్రయోజనమేమిటి?ఈ బిల్లుకు ప్రచారం కంటే పెద్ద ప్రయోజనం లేదని అధికారపక్షానికి తెలియనిది కాదు. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నందువల్ల దాన్నుంచి దృష్టి మళ్లించేందుకే ఈ బిల్లు ప్రవేశపెట్టారన్న విశ్లేషణలూ లేకపోలేదు. ప్రభుత్వం ఊహించినట్లుగానే బిల్లుపై ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. తద్వారా అవినీతిపై తాము చేస్తున్న పోరాటాన్ని వారు వ్యతిరేకిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా, ఇతర నేతలు ఆరోపించేందుకు ఆస్కారం కలిగింది. ఏమైనా ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయనడంలో సందేహం లేదు. రాహుల్‌గాంధీ ఇప్పటికే యాత్రలు ప్రారంభించి ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. పహల్గాం దాడి కాగానే మోదీ కూడా బిహార్‌కే వెళ్లి పాకిస్థాన్‌కు బుద్ధి చెబుతానని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్‌కు తోడు రాజ్యాంగ సవరణ బిల్లు కూడా ప్రతిపక్షాలను ఎండగట్టేందుకు మోదీ సేన ఉపయోగించుకుంటుందనడంలో సందేహం లేదు. రాజ్యాంగ సవరణ బిల్లు పట్ల ప్రతిపక్షాలు ఆందోళన చెందేందుకు కారణాలు లేకపోలేదు. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కుప్పకూల్చేందుకు కేంద్రం సీబీఐ, ఈడీ వంటి కేంద్ర ఏజెన్సీలను తప్పక ఉపయోగించుకోగలదని విపక్షాలు గట్టిగా విశ్వసిస్తున్నాయి. మనీలాండరింగ్ చట్టం ప్రకారం ఒక ముఖ్యమంత్రిని కానీ, మంత్రిని కానీ అరెస్టు చేస్తే వారికి 30 రోజుల వరకు బెయిల్ దొరికేందుకు అవకాశం లేదు. అదే అదనుగా వారిని తొలగించవచ్చు. ముఖ్యమంత్రిని అరెస్టు చేస్తే అధికారంలో ఉన్న ప్రభుత్వం కుప్పకూలిపోతుందని లేదా అధికారంలో ఉన్న పార్టీలో లుకలుకలు బయలుదేరుతాయనేది కూడా ప్రతిపక్షాల వారి ఆందోళన. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు ముఖ్యమంత్రి పదవికోసం మంత్రి పదవులకోసం అర్రులు చాస్తూ ఉంటారు. కనుక ఆ పార్టీని దెబ్బతీయడం కేంద్రంలో ఉన్న పార్టీకి సులభం.ఈ బిల్లు ప్రవేశపెట్టేందుకు మోదీ ప్రభుత్వానికి అనేక కారణాలున్నాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో అరెస్టయి 156 రోజులు జైలులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగారు. ఆయన మంత్రివర్గంలో ఉన్న సత్యేంద్ర జైన్ హవాలా కేసులో అరెస్టయినప్పటికీ చాలా కాలం మంత్రి పదవిలో కొనసాగారు. తమిళనాడులో కూడా డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ తన మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలుపాలైనప్పటికీ అతడిని మంత్రివర్గంలో కొనసాగించారు. మంత్రివర్గం నుంచి తొలగించాలని గవర్నర్ రవి ఆదేశించినప్పటికీ స్టాలిన్ ఒప్పుకోలేదు. నిజానికి గతంలో ఆరోపణలు వచ్చినా, కోర్టు వ్యాఖ్యలు చేసినా, తమ మంత్రిత్వశాఖ పరిధిలో ఏవైనా దుర్ఘటనలు జరిగినా మంత్రులు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసేవారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాపిటేషన్ ఫీజులపై హైకోర్టు తప్పుపట్టడంతో ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డిని రాజీనామా చేయించారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న యడ్యూరప్ప, తమిళనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జయలలిత, బిహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ తమను అరెస్టు చేయకముందే పదవులనుంచి తప్పుకున్నారు.

## ఏపీలో వర్షాలు.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి: మంత్రి అనిత

బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీ వ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆమె ఫోన్‌లో మాట్లాడారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. కృష్ణా పరివాహకంతో పాటు లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. సహాయక చర్యలకు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. ప్రమాదకర హోర్డింగులు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలన్నారు.

### విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

మరోవైపు విద్యుత్ అధికారులతో ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలతో విద్యుత్ సమస్యలు ఎక్కడెక్కడ తలెత్తాయని ఆయన ఆరా తీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఒకట్రెండు చోట్ల మినహా పెద్ద ఇబ్బందులు తలెత్తలేదని అధికారులు ఆయనకు తెలిపారు. ఉత్తరాంధ్రలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యుత్ ప్రమాదాలు తలెత్తకుండా ప్రజల్ని అప్రమత్తం



చేయాలని అధికారులకు గొట్టిపాటి సూచించారు. వినాయక విగ్రహాల తరలింపు సమయంలోనూ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక.. హంద్రీనీవాను పక్కన పడేసింది

గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానంపై సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.84వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. నదుల అనుసంధానానికి పొరుగు రాష్ట్రాల సమ్మతి అవసరమని.. చంద్రబాబు ఆ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలపైనా రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం రూ.400 కోట్లు ఖర్చు చేయలేక హంద్రీనీవా ప్రాజెక్టును పక్కన పడేసిందని.. కూటమి



ప్రభుత్వం దాన్ని పూర్తి చేసిందని చెప్పారు. నెల్లూరులో మీడియాతో ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడారు. "కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పూర్తవుతున్నాయి. సోమశిలకి 18,750 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 150 టీఎంసీల నీటిని నిల్వ చేస్తాం. గత ప్రభుత్వం సోమశిల నుంచి కండలేరు ఫ్లడ్ ఛానల్ సామర్థ్యం 12 వేల క్యూసెక్కుల నుంచి 24 వేలకి పెంచుతామంది. మాజీ సీఎం జగన్, మాజీ మంత్రి ఆలోచన లేకుండా కమీషన్ల కోసం టెండర్లు పిలిచారు. పనులు మధ్యలోనే ఆపేశారు. సోమశిల హైలెవల్ కెనాల్ కోసం అవసరమైన భూసేకరణకు సీఎం చంద్రబాబు నిధులిచ్చారు. జిల్లాలో 40 పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.12.8కోట్ల నిధులు ఇచ్చారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.50కోట్లు కేటాయించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి జిల్లా ప్రజల తరుపున కృతజ్ఞతలు" అని ఆనం అన్నారు.

## అమరావతిపై.. అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి..

సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ అమరావతి ప్రాంతంలో వందల ఏళు ్లగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు..విజయవాడ: సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం, భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఎంతోమంది కన్నీరు పెట్టారన్నారు. ఆంధ్ర ప్రాంత ప్రజల కోసం ఒక రాజధానిగా అమరావతిని ఆనాటి ప్రభుత్వం ప్రకటించిందని, రాజకీయంగా అప్పుడు అందరూ ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. ప్రజల సహకారంతో వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు. అయితే ప్రభుత్వం మారగానే అమరావతికి గ్రహణం పట్టిందన్నారు. రాజధానిని పూర్తిగా చంపేలా కుట్రలు చేశారని తెలిపారు. రాజధాని కోసం త్యాగాలు చేసిన రైతులను అవమానించారని, అమరావతిపై బురద జల్లడమే కాకుండా కుట్రలు చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల పేరుతో పక్కా ప్లాన్‌తో అమరావతి లేకుండా చేయాలని చూశారన్నారు. ఈ క్రమంలోనే అమరావతి ముంపు ప్రాంతం అని ప్రచారం చేయించారని చెప్పారు.ఇన్ సైడ్ ట్రేడింగ్ అని ప్రచారం చేయగా.. అదేం లేదని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆలపాటి సురేష్ అన్నారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని గుర్తు చేశారు. అయితే మళ్లీ ఇప్పుడు అమరావతి మునిగిపోతుందంటూ అసత్య ప్రచారం మొదలైందన్నారు. సోషల్ మీడియాతో పాటూ ఒకవింగ్ ప్రధాన మీడియాలో అమరావతి చెరువు అంటూ కథనాలు రాశారన్నారు. రాజధాని ప్రాంతంలో వందల ఏళ్లుగా ప్రజలు నివాసాలు ఉంటున్నారని తెలిపారు. మొన్న వచ్చిన వరదలకే మునిగిపోయిందని రాశారని.. దీనిపై ప్రశ్నిస్తే.. భావ ప్రకటన




స్వేచ్ఛ కిందకు వస్తుందా.. అంటూ నిలదీశారు. నిజాన్ని కాదని అబద్ధాలు చెప్పే హక్కు ఎవరికీ ఉండదని పేర్కొన్నారు.
హక్కుల గురించి మాట్లాడేవారికి నిజాలు చూపే ధైర్యం ఉండాలంటూ ఆలపాటి సురేష్ అన్నారు. భారత రాజ్యాంగంలో మీడియా స్వేచ్ఛ అనేది ఎక్కడా లేదని.. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇష్టం వచ్చినట్లుగా అబద్ధాలు ప్రచారం చేస్తే ఎలా అంటూ ప్రశ్నించారు. 19 1%ఖ% ద్వారా వచ్చిన హక్కులే మీడియాకు కూడా వర్తిస్తున్నాయని, ఎవరైనా రాజ్యాంగ వ్యవస్థ లకు కట్టుబడే పని చేయాలని గుర్తు చేశారు. మీడియా సమాజ శ్రేయస్సు, సమాజ హితం కోసం పని చేయాలని హితవుపలికారు.
అమరావతిని ఎదగకుండా చేసే కుట్ర జరుగుతుందన్నారు. అందుకే పదే పదే అబద్ధాలు ప్రచారం చేస్తూ అమరావతిపై విషం చిమ్ముతున్నారని చెప్పారు.
అందరూ నడుం బిగించి అమరావతిపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలంటూ ఆలపాటి సురేష్ పిలుపునిచ్చారు. అమరావతి ముంపు ప్రాంతం కాదు..అభివృద్ధి చెందే రాజధాని అనే వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి విష ప్రచారాలను తిప్పి కొట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి సునీల్ చౌదరి, ప్రముఖ చరిత్రకారులు సాయి, వివిధ రంగాల నిపుణులు, రాజధాని ప్రాంతాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 4,05,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో 33 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజలు ఈ కేంద్రాలకు తరలిపోవాలని సూచించారు.
కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి అని పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ఇళ్లను గుర్తించామని, సచివాలయ సిబ్బంది ఇంటికి వచ్చి సమాచారం ఇచ్చిన వెంటనే పునరావాస కేంద్రాలకు వెళ్లడం మంచిదని సూచించారు.

### ప్రమాదం లేదు

తిరువూరులో నిన్న రాత్రి 30 నుండి 40 సెం.మీ. వర్షపాతం నమోదైనప్పటికీ, ఆ నీరు బుడమేరికి చేరినా అక్కడ ఎటువంటి ఇబ్బందులు లేవని అధికారులు తెలిపారు.




ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం ఉన్నప్పుడు బయటకు వెళ్లొద్దని సూచించారు. అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. అప్రమత్తతతోనే ప్రాణాలు కాపాడుకోగలుగుతామని వివరించారు.

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు.

# నగరంలో వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించండి.

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి, గాయత్రి వార్తలు :** నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలో గోవిందరాజ స్వామి మాడా వీధులు, రైల్వే స్టేషన్, పిజిఅర్ థియేటర్ రోడ్డు, పి.కె.లేఔట్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఏర్పడిన తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను ఎప్పటికప్పుడు వేర్వేరుగా సేకరించాలని అన్నారు. మాడా వీధుల్లో దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను పరిశీలించి అన్ని దుకాణాల వద్ద ఏర్పాటు చేయించాలని అన్నారు. వినాయక చవితి సందర్భంగా అక్కడక్కడ కాలువల్లో చెత్త వేస్తున్నారని నిర్వాహకులకు అవగాహన కల్పించి పారిశుధ్య కార్మికులకు ఇచ్చేలా చేయాలని అన్నారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు ఉన్నారు.


# గుండెపోటుతో భవన నిర్మాణ కార్మికుడు మృతి




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** గుండె పోటుతో భవన నిర్మాణ రంగ కార్మికుడు మృతి చెందాడు. పట్టణంలోని శాంతి నగర్ కు చెందిన పోలయ్య(50) భవన నిర్మాణ రంగ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం పెళ్ళకూరు మండలంలోని నెలబల్లి గ్రామానికి వెళ్లి ఓ ఇంటి వద్ద సెంట్రింగ్ పనులు చేస్తుండగా గుండె పోటుకు గురయ్యాడు. సహచర కార్మికులు గుర్తించి హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సమన్వయ కమిటీ సమావేశానికి ఫోరం లీడర్స్ హాజరుకావాలి....

**- ఏపీ సి హెచ్ ఆర్ పి యఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగళ్ళ ఉదయ్ కుమార్**



**కావలి : గాయత్రి వార్తలు** ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ గురువారం నెల్లూరులో విలేకరులతో మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశానికి ఫోరం లీడర్స్ హాజరుకావాలని కోరారు ఈ సమావేశంలో వినియోగదారుల హక్కులు మానవ హక్కుల రక్షణ తదితర అంశాలపై తీసుకోవాల్సిన విధి విధానాలు వివరించడం జరుగుతుందని తెలిపారు సమన్వయ కమిటీకి సంబంధించిన లీడర్స్ ని సమావేశంలో ప్రకటించడం జరుగుతుందని అన్నారు ఒక్కొక్కరికి వింగ్ ల వారీగా అప్పగించడం జరుగుతుందని తెలిపారు మానవ హక్కుల ఉల్లంఘనలు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని తెలిపారు వినియోగదారులు ఎక్కడా మోసపోకుండా చూసుకోవాలని సూచించారు వస్తువులను కొనుగోలు చేసే సమయంలో విధిగా బిల్లు తీసుకురావాలని తెలియజేశారు ఎక్కడైనా సమస్య జఠిలంగా ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర న్యాయ సలహాదారుకి సమస్యను వివరించి తగు ఆధారాలతో కేసులు నమోదు చేయించాలని ఫోరం సభ్యులను ఆదేశించారు గణేష్ ఉత్సవాలు సందర్భంగా ప్రజలు సమన్వయంతో జరుపుకోవాలని తెలియజేశారు

# వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

-



**కావలి : గాయత్రి వార్తలు** వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా బుధవారం పలు ఆలయాల్లో, వినాయక విగ్రహాల వద్ద జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధిలోని కమల గణపతి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.. స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి పట్టణంలోని అన్నపూర్ణ క్లాత్ మార్కెట్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. కావలి పట్టణం బృందావనం కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు.. స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.. కావలి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. భగత్ సింగ్ కమిటీ ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో ఏర్పాటు చేసిన గణ నాదుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. కావలి పట్టణం పాతూరు శివాలయంలోని వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. స్వామి వారి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం శివాలయంలోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. వేద పండితులు ఎమ్మెల్యే కు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# విద్యుత్ అమర వీరుల సాక్షిగా..

**- అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటాం**




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల త్యాగాల సాక్షిగా అదానీ స్మార్ట్ మీటర్లను అట్టుకుంటామని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ కూడలిలో గురువారం వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ బషీర్ బాగ్ విద్యుత్ పోరాటంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురుని బలిగొని నేటికి సరిగ్గా 25 ఏళ్లు గడుస్తోందన్నారు. ఆ ఘటన ఫలితంగా చంద్రబాబు అధికారాన్ని కోల్పోయారని గుర్తు చేశారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా అప్పట్లో చంద్రబాబు పాలన కొనసాగించారని మండిపడ్డారు. నేడు అదే పంథాను అనుసరిస్తూ ఓటమికి మరింత చేరువవుతున్నారని హెచ్చరించారు. ఇప్పటికైనా మేల్కొని ప్రజలపై అదానీ స్మార్ట్ మీటర్లు, అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని రుద్దడం మానకుంటే మరో విద్యుత్ ఉద్యమం తప్పదన్నారు. అనంతరం అదానీ స్మార్ట్ మీటర్లను అడ్డుకుంటామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య సంక్రాంతి వెంకటయ్య, వెంకటేష్, అన్వర్ బాషా, లాల్ బాషా, సిపిఐ నేతలు గోపి, మించిల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ టీడీపీ కార్యకర్త మృతి



**తొట్టంబేడు మండలం, గాయత్రి వార్తలు:** చికిత్స పొందుతూ టీడీపీ కార్యకర్త మృతి చెందిన సంఘటన గురువారం మండలంలోని బోనుపల్లి దళితవాడలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు..స్థానిక గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కొప్పల రమేష్(44) కొయ్యబొమ్మల కళాకారుడిగా జీవనం సాగిస్తున్నాడు. పది రోజుల కిందట ప్రమాదవశాత్తు కింద పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఈ క్రమంలో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యా, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడంతో రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గణేష్ మండపాలకు క్యారం బోర్డులు పంపిణీ...



**గాయత్రి వార్తలు:** సోషల్‌బిమీడియా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా గణపతి మండపాలకు క్యారమ్ బోర్డుల పంపిణీ చేసినారు.టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం రోజు బాలసముద్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొనారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ**



**గాయత్రి వార్తలు:** వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవాకాశాలున్నాయని, గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో సరైన వైద్యం చేయడానికి పూర్తీ స్థాయిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలు సకాలంలో ఉపయోగించుకొని ఆరోగ్యమైన జీవితం కొనసాగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ సూచించారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పటు చేసినా మీడియా సమావేశంలో సూపరింటెండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువ రోజులు జ్వరంతో భాదపడితే వెంటనే జిల్లా ఆసుపత్రిలో వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దని, ఆయా వ్యాధులకు జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. విషజ్వరాలతో అడ్మిట్ అయిన రోగులు డ్యూటీ డాక్టర్ ల పట్ల గాని, ఏవైనా ఇతరత్రా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని, ప్రతివ్యక్తి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరుచుకునే బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఏం ఓ డాక్టర్ రాము,డాక్టర్ ప్రణిత పాల్గొన్నారు.

# మైనర్ బాలల దొంగతన గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్న ఆత్మకూరు పోలీసులు

**గాయత్రి వార్తలు:** మద్యానికి, జల్సాలకు బానిసలైన నలుగురు మైనర్ బాలల దొంగతన గ్యాంగ్‌ను ఆత్మకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అక్కంపేట సమ్మక్క సారలమ్మ ఆర్చి వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానం కలగడంతో నలుగురిని ఆపి విచారించారు. విచారణలో, వారు బైకుల నుంచి పెట్రోల్ తీయడం, టూ-వీలర్లు, మోటార్లను దొంగతనం చేయడం వంటి పనుల్లో నిమగ్నమై ఉన్నట్టు ఒప్పుకున్నారు. 24న రాత్రి కందిబండ గ్రామంలో ఒక స్ప్లెండర్ ప్లస్ బైక్, పెద్దాపూర్ గ్రామంలో మరో స్ప్లెండర్ ప్లస్ టూ-వీలర్‌ను దొంగలించారని పోలీసులు తెలిపారు. అదేవిధంగా, కామారం గ్రామపంచాయతీ పరిధిలో ఒక మోటార్, కటాక్షపూర్ చెరువులో రెండు మోటార్లను కూడా అపహరించినట్టు నిందితులు అంగీకరించారు.



**అదుపులోకి తీసుకున్న మైనర్లు:**

1. గణిపాక వరుణ్
2. ఎం.డి. ఖలీద్
3. ఆలకుంట సుశాంత్
4. కుమ్మరి అభిరామ్

తల్లిదండ్రులు పిల్లలపై కంటపెట్టాలని, చెడు అలవాట్లకు బానిసలవకుండా జాగ్రత్త వహించాలని పోలీసు అధికారులు సూచించారు.

# బాబా మందిరంలో నవరాత్రి వేడుకలు..

**గాయత్రి వార్తలు:**




గణేష్ నవరాత్రి ఉత్సవాలు హన్మకొండ సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడానికి మందిరంలో మట్టి గణపతిని ప్రతిష్టించారు. గురువారం నిర్వహించిన ఆది దేవుని పూజా కార్యక్రమాలలో మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్, వాగ్దేవి విద్యా సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి, వాహిని , వెంకన్న కళ్యాణి దంపతులు తదితరులు పాల్గొన్నారు. మందిర పూజారులు కిషోర్ శర్మ ,మణిశర్మ, చందు లు పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్న మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్..



**తిరుమల, గాయత్రి వార్తలు:** తిరుమల శ్రీవారిని గురువారం మహారాష్ట్ర గవర్నర్,ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. వీరికి ఆలయంలో వద్ద టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, తుడా చైర్మన్, టి టి డి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి, బోర్డు సభ్యులు ఆయన వెంట రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ , పనబాక లక్ష్మి స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాటును చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేద ఆశీర్వచనం ఇవ్వగా టిటిడి అధికారులు స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేశం సుభిక్షంగా ఉండలని స్వామివారిని ప్రార్థించినట్లు వెల్లడించారు.


# బాహుబలి ది ఎపిక్

## ప్రభాస్, తమన్నాల రోమాన్స్ కట్




రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి.. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచిన 'బాహుబలి' మరోసారి వండర్స్ సృష్టించడానికి ఒకేచిత్రంగా విడుదలవుతోంది. ఈ చిత్రం విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మరోసారి ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయనున్నట్లు టీమ్ ప్రకటించింది. రెండు భాగాలుగా వచ్చిన సినిమాలను 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే భాగంలో తీసుకురానున్నారు. అయితే అందులోని ఏ సన్నివేశాలను కట్ చేస్తారా? అని అందరిలో ఆసక్తి నెలకొంది. తాజాగా ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దర్శకధీరుడు ఈ సినిమాకు సంబంధించిన కొన్ని విషయాలను పంచుకున్నారు.బాహుబలి: ది ఎపిక్' రిలీజ్ విషయంలో అన్నిటికంటే కష్టమైన పని ఎడిటింగ్ అన్నరు. రెండూ కలిపి దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్-టైమ్ ఉన్నాయి. వీటిని కట్ చేసి ఒక భాగంగా విడుదల చేయాలి. ఏ సన్నివేశాలను ఉంచాలి? వేటిని తీసేయాలి? అనే విషయంపై మేం తీవ్రంగా చర్చించుకుంటున్నట్లు వెల్లడించారు. 'బాహుబలి'లోని ప్రతి సన్నివేశం, పాట నాకు విలువైనదే. దేన్ని తీసేయాలో అర్థం కాలేదు. నిడివి తగ్గించాలంటే కొన్ని కట్ చేయక తప్పదు. అందుకే పాట, కొన్ని సన్నివేశాలను తొలగించాలని నిర్ణయించాం. 'కన్నా నిదురించరా' పాటను కట్ చేశాం. అలాగే, ప్రభాస్-తమన్నా మధ్య సాగే కొన్ని రొమాంటిక్ సన్నివేశాలను కూడా తొలగించాలని నిర్ణయించుకున్నాం. 'బాహుబలి: ది ఎపిక్'తో ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వాలనుకుంటున్నా అని రాజమౌళి తెలిపారు. అక్టోబర్ 31న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది. దీని నిడివి విషయంలో ఎన్నోవార్తలు వస్తున్నప్పటికీ చిత్రబృందం మాత్రం ఇప్పటి వరకూ అధికారికంగా స్పందించలేదు. ఎన్ని గంటలు ఉంటుందనే విషయం రాజమౌళికి తప్ప మరెవ్వరికీ తెలియదని నటు-డు రానా తెలిపారు. తాజాగా విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.

# రామ్‌చరణ్ పెద్దిలో వేయిమంది డ్యాన్సర్లతో షూట్




రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. వినాయక చవితి వేళ కూడా చిత్ర బృందం షూట్‌లో పాల్గొంది. మైసూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో బుధవారం ఓ మాస్ సాంగ్‌ను చిత్రీకరించారు. జానీ మాస్టర్ ఆధ్వర్యంలో రామ్‌చరణ్‌తోపాటు- 1000 మందికిపైగా డ్యాన్సర్లతో సాంగ్ షూట్ చేపట్టారు. సెట్స్ నుంచే చిత్ర బృందం ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు వీడియో విడుదల చేసింది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా మూవీ ఇది. కొన్ని రోజుల క్రితం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక షెడ్యూల్ షూటింగ్ పూర్తిచేసుకున్న సంగతి తెలిసిందే. 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటు-డు దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హీరో- డైరెక్టర్, హీరో- హీరోయిన్ కాంబినేషన్లతోపాటు- ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఓ షాట్ మరిన్ని అంచనాలు పెంచింది. వచ్చే ఏడాది మార్చి 27న సినిమా విడుదల కానుంది.



# ఘాటి ప్రమోషన్లలో కనిపించని అనుష్క

పాన్-ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో 'ఘాటి' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేటర్లలో రిలీజ్‌కి సిద్ధమవుతోంది. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో యాక్షన్ క్రైమ్ డ్రామా, గంజాయి మాఫియా నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీలో అనుష్క ఓ శక్తివంతమైన గిరిజన మహిళ గా కనిపించనుంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్‌లో అనుష్క అదిరిపోయే గెటప్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫ్యాన్స్‌లో ఫుల్ హైప్ నెలకొంది. అయితే ఈ మధ్య కాలంలో సినిమా తో పాటు- ప్రమెషన్స్ విషయంలో కూడా ప్రతి ఒక్క మూవీ టీం చాలా కష్టపడుతున్నారు. కానీ, 'ఘాటి' ప్రమోషన్స్‌లో అనుష్క కనిపించకపోవడం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అయితే..ఈ విషయంపై నిర్మాత స్పష్టత ఇచ్చారు.. అనుష్క ప్రమోషన్స్‌లో పాల్గొనబోనని షూటింగ్‌కు ముందే స్పష్టంగా తెలిపింది. ఆ మేరకు ఒప్పందం కూడా కుదిరిందని తెలిపారు. దీంతో ఆమె ఎందుకు ప్రమోషన్స్‌కు దూరంగా ఉన్నది? అనే ప్రశ్న పై టాలీవుడ్ వర్గాల్లో రూమర్లు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత కారణాలా, లేదా ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ కారణమా అన్నది తెలిడం లేదు. ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అయినా అనుష్క హాజరేయేనా? అనే అంశం ఫ్యాన్స్‌లో చర్చనీయాంశంగా మారింది. అంటే దీని బట్టి సినిమా షూటింగ్ వరకు మాత్రమే అనుష్క కమిటైనట్లు-, ప్రమోషన్, సక్సెస్ మీట్‌లకు హాజరు కారని స్పష్టంగా తెలుస్తోంది. కానీ అనుష్క హాజరు కాలేకపోయినా, ఘాటి టీమ్ దేశవ్యాప్తంగా ప్రమోషన్లకు సిద్ధంగా ఉంది.

# మిరాయ్ ట్రైలర్ విడుదల




యువ నటుడు తేజ సజ్జా ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'మిరాయ్'.మంచు మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఇది రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ వీడియోలో సినిమాలో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు ఏ స్థాయిలో ఉండనున్నాయో చూపారు. డ్రాగన్‌తో హీరో పోరాటం, 'దునియాలో ఏదీ నీది కాదు..' అంటూ వచ్చే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా విడుదల కానుంది. టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా చిత్రాలో 'మిరాయ్' ఇకటి. తేజ సజ్జా హీరోగా, కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైప ప్రతి ఒక్క అప్‌డేట్ లో యాక్షన్ సన్నివేశాలను మరొక స్థాయికి తీసుకెళ్లగా.. తాజాగా ఈ సినిమా -ట్రైలర్ విడుదల చేశారు. కాగా ఈ -ట్రైలర్ మంచి ప్రామిసింగ్‌గా ఉందని చెప్పాలి. ముఖ్యమైన ఓ 9 శక్తివంతమైన గ్రంథాలు.. వాటి కోసం వెతికే విలన్, వాటిని అతనికి చిక్కకుండా చేసేందుకు పోరాటం చేసే హీరో ఈ మధ్యలో సాలిడ్ యాక్షన్, అడ్వెంచర్ ఎలిమెంట్స్ ఊహించని లెవెల్లో ఉన్నాయి. మొత్తనికి సెపరేట్ ప్రపంచాన్ని చూపిస్తూ మేకర్స్ ఇంప్రెస్ చేశారు. కాగా ఈ కార్యక్రమంలో తేజ సజ్జా మాట్లాడుతూ.. 'నేను పాన్ ఇండియా హీరో కావాలనుకోవడం లేదు. ఎందుకంటే మన తెలుగు ప్రేక్షకుల కోసం మాత్రమే నటిస్తున్నాను. మీ అందరి మెప్పు కోసం వర్క్ చేస్తున్నాను. నా సినిమా మిగతా వారికి నచ్చితే అది బోనస్ మాత్రమే. నేను ఎల్లప్పుడూ మీ దగ్గరే ఉంటాను, మీ కోసం ప్రెస్ మీట్స్ నిర్వహిస్తాను. ఈ సినిమాలో మంచు మనోజ్ కనిపించిన ప్రతిసారీ ఆడియన్స్‌కు గూస్ బంప్స్ వస్తాయి' అని తెలిపారు. అలా తేజ తన అభిమానుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానాన్ని, వారి కోసం చేస్తున్న కృషిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆయన చెప్పినట్లు-, ఈ సినిమా పూర్తిగా తెలుగు ప్రేక్షకుల కోసం కట్టు-బడి రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌లోని ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు కొత్త అనుభవాన్ని ఇవ్వనుందని అర్థం అవుతుంది.

# 98వ ఆస్కార్ ఎంట్రీ సాధించిన పాపా బుకా




కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ సహ నిర్మాతగా వ్యవహరించిన 'పాపా బుకా' 98వ ఆస్కార్ పురస్కారాల పోటీకి ఎంట్రీ సాధించింది. పపువా న్యూ గినీ దేశం నుంచి అర్హత పొందిన తొలి సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఇది పోటీ-పడనుంది. పపువా న్యూ గినీకి చెందిన నోయెలెన్ తౌలాతో కలిసి పా. రంజిత్ , అక్షయ్ కుమార్ పరిజా, ప్రకాశ్ బరే సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది. మూడు జాతీయ అవార్డులు అందుకున్న మలయాళ దర్శకుడు బిజుకుమార్ దమోదరన్ తెరకెక్కించడం విశేషం. తమ దేశానికి స్వాతంత్య్రం వచ్చి 50 ఏళ్లు పూర్తికాబోతున్న సందర్భంగా నోయెలెన్.. భారతీయులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించారు. పా.రంజిత్ సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమ నిర్మాణ సంస్థ నీలం ప్రొడక్షన్స్ గర్వించదగ్గ క్షణమని పేర్కొన్నారు. 'పాపా బుకా' కథను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన వారితో కలిసి పని చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానన్నారు. పపువా న్యూ గినీ సినిమాకు ఇది ఒక చరిత్రాత్మక క్షణం. 'పాపా బుకా'.. మన కథలు, మన సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. అకాడమీ అవార్డుల వేదిక ద్వారా ప్రపంచానికి ఈ చిత్రాన్ని అందించనున్నందుకు ఆనందంగా ఉందని పపువా న్యూ గినీ ఆస్కార్ సెలక్షన్ కమిటీ- ఛైర్మన్ డాన్ నైల్స్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధంలో.. పీఎన్‌జీలో పోరాడిన భారతీయ సైనికుల గురించి చాటి చెప్పే చిత్రమిది. పీఎన్‌జీ దేశస్థుడుతో కలిసి భారతీయ నటు-లు రీతాభరి చక్రవర్తి, ప్రకాశ్ బరే తదితరులు నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 19న విడుదల కానుంది.

# కొత్త లోక ట్రైలర్ విడుదల

ప్రేక్షకులను అలరించేందుకు మరో ఫాంటసీ థ్రిల్లర్ రాబోతోంది. కల్యాణి ప్రియదర్శన్ , నస్లేన్ ప్రధాన పాత్రల్లో డామినిక్ అరుణ్ తెరకెక్కించిన చిత్రం 'కొత్త లోక' తొలిభాగం 'కొత్త లోక: చంద్ర' పేరుతో ఈ నెల 29న బాక్సాఫీసు ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఇప్పటికే మలయాళం ట్రైలర్ రిలీజ్ చేసిన చిత్ర బృందం తెలుగు ట్రైలర్ ను మంగళవారం విడుదల చేసింది. ఇందులో సూపర్ పవర్స్ ఉన్న లోకగా కల్యాణి కనిపించారు. వేరే ఊరికి వెళ్లిన లోక.. ఎందుకు తన పద్ధతి మార్చుకోవాల్సి వచ్చింది? ఆమెకు ఎదురైన సవాళ్లేంటి? తదితర అంశాలతో సినిమాని తెరకెక్కించనట్టు- -ట్రైలర్ చూస్తూ అర్థమవుతోంది.

